శక్తి అనుభవమౌతాయి. ఒకవేళ ఏదైనా లోపంగా ఉంటే 14 కళలవారిగా రెండవ తరగతిలోకి వస్తారు. ఇటువంటి ఆత్మలు ఇప్పుడు కూడా శ్రేష్ఠ ప్రాప్తి నుండి వంచితంగా ఉండిపోతారు మరియు భవిష్యత్తులో కూడా సత్వప్రధాన ప్రాప్తికి బదులు సతో ప్రాప్తినే పొందుతారు. అంటే రెండవ తరగతి అయిపోయింది కదా! మొదటి తరగతి వారు సత్వప్రధానమైన రాజ్యం మరియు ప్రకృతి యొక్క సుఖం పొందుతారు. కానీ సతో ప్రాప్తి కాదు. అందువలన ఇప్పుడు ఆలోచించుకోండి ఏమి తీసుకోవాలో? సత్వప్రధాన ప్రాప్తియా లేక సతో ప్రాప్తియా? సర్వప్రాప్తుల అనుభూతి కావాలా? లేక కొన్ని ప్రాప్తుల అనుభూతి కావాలా? ఇది స్వయానికి స్వయమే నిర్ణయించుకోండి. అప్పుడు ధర్మరాజు దగ్గరకు వెళ్ళక్కరలేదు. అర్ధమైందా? సత్యత యొక్క రీవి ఎలా ఉంటుందో? ఇంకా రీవి యొక్క విస్తారం తర్వాత వినిపిస్తాను. మంచిది.

**ఈవిధంగా రీవిగా ఉండేవారికి, సదా సర్వప్రాప్తుల అనుభూతి స్వరూపులకి, ప్రతి కర్మ చరిత్రగా అంటే శ్రేష్ఠంగా చేసేవారికి, ఒక్క సెకనులో నాలుగు ధామాలను అనుభవం చేయించేవారికి, శ్రేష్ఠ అదృష్టవంతులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రతీ కల్పంలో అతి సమీప ఆత్మల యొక్క రూపం, రేఖ మరియు వేళ. 21-12-78

సర్వుల భాగ్యవిధాత అన్నీ తెలిసిన శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా అమృతవేళ పిల్లలతో మధుర కలయిక జరుపుకుంటూ, నాలుగువైపుల ఉన్న పిల్లలను చూసి పరస్పరం ఒక విశేషమైన విషయంపై ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఏ విషయం గురించి? ప్రతీ బిడ్డ యొక్క దివ్యజన్మ యొక్క రూపురేఖలు లేదా జన్మించిన ఘడియని అనగా వేళని చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి వేళ మరియు రూపురేఖల ఆధారంగా వర్తమాన సంగమయుగీ జీవితం మరియు భవిష్య జీవితం ఆధారపడి ఉంది. రూపంలో ఏమి చూశారు? జన్మిస్తూనే శక్తిరూపం యొక్క మెరుపు ఉందా; వియోగం నుండి యోగం యొక్క రేఖ ఉందా అంటే చాలా దప్పికతో ఉన్న రూపం ఉందా మరియు సేవాధారి స్వరూపం ఉందా, రాగానే సదా అతీంద్రియ సుఖం యొక్క రూపం ఉందా అని చూశారు. వాటితో పాటు రేఖలు ఏమి ఉన్నాయి? వస్తూనే సంపూర్ణ దీపపురుగుల యొక్క రేఖ ఉందా? లేదా పురుషార్ధి రేఖ ఉందా? వరదాని రేఖ ఉందా? ధైర్యం మరియు ఉల్లాసం యొక్క రేఖ ఉందా లేక జన్మ తీసుకుంటూనే సహయోగం ఆధారంగా నడిచే రేఖ ఉందా అని చూస్తున్నారు. అలాగే వేళని కూడా చూస్తున్నారు. సెకనులో నిశ్చయబుద్ధి అయ్యారా? ఏడు రోజుల కోర్సు తర్వాత అయ్యారా లేక చాలా సమయం తర్వాత నిశ్చయబుద్ధి అయ్యారా లేక సంశయం మరియు నిశ్చయం యొక్క యుద్ధం జరుగుతూ జరుగుతూ నిశ్చయబుద్ధి అయ్యారా లేక ఇప్పటికీ ఇంకా యుద్ధమే జరుగుతుందా? ఒక సెకనులో నిశ్చయం అంటే దృష్టి ద్వారా అద్భుతం. రెండవ నెంబర్ - శ్రేష్ఠ మాట ద్వారా అద్భుతం జరిగినవారు. మూడవ నెంబర్ - వ్యాపారస్తునితో వ్యాపారం చేసినట్లుగా విలువను మాటిమాటికీ తెలుసుకుని ఆ తర్వాత మరజీవ అయినవారు. నాలుగవ నెంబర్ - కొంచెం ప్రాప్తి, స్నేహం, సాంగత్యం, పరివర్తన ఆధారంగా ఇప్పుడే సంశయం మరలా ఇప్పుడే నిశ్చయం ఇలా ఉన్నవారు. ఈరోజు


Created by Universal Document Converter

బాప్‌దాదా ప్రతీ బిడ్డలో ఈ మూడు విషయాలను చూసి ఆత్మిక సంభాషణ చేసుకున్నారు 1. మరజీవ జీవితంలో సదా నిర్విఘ్నంగా తీవ్ర పురుషార్థంలో వెళ్ళేవారు. 2. ప్రాప్తి ద్వారా అనుభవీమూర్తులుగా అయ్యే పురుషార్థీ జీవితం. 3. ఎక్కటం, దిగటం ఈ వేగంతో నడిచే జీవితం. ఈ మూడు జీవితాలు రంగు, రూపు, వేళపై ఆధారపడి ఉన్నాయి.

ఎవరైతే ప్రతి కల్పం యొక్క అతి సమీప ఆత్మలు లేదా పదమాపదభాగ్యశాలి ఆత్మలు ఉంటారో వారి రూపం, రేఖ మరియు వేళ ఏమి ఉంటాయో తెలుసా? అటువంటి వారు సెకనులో చేరుకుంటారు మరియు బాబా వారిగా అయిపోతారు. కల్పపూర్వ భాగ్యం యొక్క ప్రేరణ ఆధారంగా జన్మతోనే బ్రాహ్మణులుగా అవ్వటం కాదు, మేము బ్రాహ్మణులమే, మొదట కూడా ఉన్నాము, ఇప్పుడు కూడా ఉన్నాము అని అనుభవం చేసుకుంటారు. సెకనులో మనది అనేది అనుభవం అవుతుంది. చూసారు మరియు తెలుసుకున్నారు. ఇటువంటి వేళ వారి రూపం, రేఖ ఎలా ఉంటుంది? మొదటి నెంబర్ వారి వేళ గురించి ఇప్పుడు చెప్పాను. వారి రూపం ఏమి ఉంటుంది? జన్మతోనే ఒకే రూపంలో ఉంటారు. శక్తి, శాంతి మరియు సుఖమే కాదు జన్మతోనే అన్ని వారసత్వాలకు అధికారిగా ఉంటారు. ఇలా అన్ని స్వరూపాల యొక్క అధికారం యొక్క అనుభూతిని చేసుకుంటారు. ఎలా అయితే బీజంలో మొత్తం వృక్షం యొక్క సారం నిండి ఉంటుందో అలాగే నెంబర్‌వన్ అంటే బాబా సమాన సమీప ఆత్మలు లేదా నెంబర్‌వన్ వేళ కలిగిన ఆత్మలు సర్వ స్వరూపాల యొక్క ప్రాప్తి యొక్క ఖజానాలను వస్తూనే అనుభవం చేసుకుంటారు. ఇదే స్వరూపం నిజ స్వరూపం అని అనుభవం చేసుకుంటారు. సుఖం యొక్క అనుభవం అవుతుంది, శాంతి అనుభవం అవ్వటంలేదు, శాంతి అనుభవం అవుతుంది కానీ సుఖం, శక్తి యొక్క అనుభవం అవ్వటంలేదు ఇది మొదటి నెంబర్ వేళ వారి అనుభవం కాదు. సెకనులో వారసత్వం తీసుకోవటమనేది వారి వేళ మరియు స్వరూపం.

ఇప్పుడు రేఖ ఏమి ఉంటుంది? నిశ్చయబుద్ధిగా అవ్వాలి, నిశ్చయం చేసుకోవాలి అనేది సంకల్పమాత్రంగా ఉండదు. జన్మతోనే స్వతహాగా నిశ్చయబుద్ధి యొక్క రేఖ ఉంటుంది. ఎలా, అలా అనే విస్తారంలోకి వెళ్ళరు. అలా ఉండేవారము అనే దానిలో ఇలా, అలా అనే ప్రశ్నలే రావు. ఇలా జీవితమంతా తెగిపోని నిశ్చయబుద్ధి యొక్క రేఖ ఇతరాత్మలకు కూడా స్పష్టంగా కనిపిస్తుంది. నిశ్చయ రేఖ యొక్క లైన్ అఖండంగా ఉంటుంది. మధ్య,మధ్యలో ఖండితం అవ్వదు. ఇటువంటి రేఖ కలిగిన వారి మస్తకంలో అంటే స్మృతిలో సదా విజయం యొక్క తిలకం కనిపిస్తుంది. ఇటువంటి రేఖ కలిగిన వారు ఎలా అయితే బ్రాహ్మణుల యొక్క భవిష్య రూపమైన శ్రీకృష్ణుడిని కిరీటధారిగా చూపించారో అలాగే జన్మతోనే సేవ యొక్క బాధ్యతా కిరీటధారులుగా ఉంటారు. సదా జ్ఞానరత్నాలతో ఆడుకునేవారిగా ఉంటారు. సదా స్మృతి మరియు సంతోషమనే ఊయలలో ఊగుతూ జీవితం గడిపేవారిగా ఉంటారు. సదా ప్రతి కర్మలో వరదానీ హస్తం తమపై ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు. ప్రతి దినచర్యలో తమతో సర్వ సంబంధాలతో సమీపంగా మరియు సాకార రూపంలో తోడుని అనుభవం చేసుకుంటారు. స్వతహా యోగులుగా మరియు సహజయోగులుగా ఉంటారు. ఇది నెంబర్ వన్ రూపం, రేఖ, వేళ వారి గుర్తులు. స్వయాన్ని పరిశీలించుకోండి. మొదటి నెంబర్ రూపం, రేఖ, వేళ కలిగిన వారు ఎంతమంది ఉంటారు? 8 మందా లేక 108 మందా? మీరందరు ఎక్కడ ఉన్నారు? ఇప్పుడు కూడా పరివర్తన చేసుకోవచ్చు. చివర వచ్చినా ముందుకు వెళ్ళిపోవచ్చు. ఇప్పుడు కూడా పరివర్తనకు అవకాశం ఉంది. ఇప్పుడింకా


Created by Universal Document Converter

బాగా ఆలశ్యమనే బోర్డ్ పెట్టలేదు.గుప్త పురుషార్థులు రాత్రి, పగలు ఒకే ధృడసంకల్పంతో పురుషార్థం చేసి హైజంప్ చేయగలరు అందువలన ఇప్పుడు కూడా మీ భాగ్యాన్ని నెంబర్‌వన్ చేసుకునేటందుకు పురుషార్థం యొక్క లాటరీ వేస్తే నెంబర్ వస్తుంది. ఏమి చేయాలో అర్థమైందా? చివరి అవకాశం అందువలన జరిగిపోయిందేదో జరిగిపోయింది కనుక భవిష్యత్తుని శ్రేష్ఠంగా చేసుకోండి అందువలన బాప్‌దాదా అందరికీ మరలా అవకాశం ఇస్తున్నారు ఇక మరలా నిందించకండి. మేము చేయగలము కానీ చేయలేదు, సమయం లభించలేదు, పరిస్థితులు అనుకూలించలేదు అని. ఇప్పుడు కూడా దయాహృదయుడైన బాబా యొక్క దయ అనే చేయి అందరిపైన ఉంది కనుక స్వయంపై స్వయం కూడా దయాహృదయులుగా అవ్వండి. మంచిది.

**ఇలా సదా బాబా యొక్క వరదాలనే హస్తం మీపై ఉన్నట్లు అనుభవం చేసుకునేవారికి, సదా స్వయంపై మరియు సర్వులపై దయాహృయులు, తెగిపోని, అఖండ నిశ్చయబుద్ధి, అఖండ యోగులకు, సదా విజయీ తిలకధారులకు, జన్మతోనే కిరీటధారులకు, ఇలా సదా సింహాసనాధికారులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఇష్టదేవతల విశేషతలు......26-12-78

సదా పరమపూజ్యుడు మరియు ఆత్మలను పూజారి నుండి పూజ్య దేవతగా
తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు.

ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క ఒకే సమయంలో నాలుగు రూపాల యొక్క వంశాన్ని చూస్తున్నారు. మొదటిది, శివవంశం, రెండవది, బ్రహ్మావంశం,మూడవది, దేవతావంశం, నాల్గవది, ఇష్టదేవ వంశం.ప్రతి ఒక్కరి నాలుగు వంశాల యొక్క రూపం బాప్‌దాదా ఎదురుగా స్పష్టంగా ఉంది. భక్తిమార్గంలో శ్రేష్టాత్మలైన మీరే రకరకాల రూపాలలో భక్తులకు ఇష్టదేవతగా అవుతారు. ఈ సమయంలో కూడా మీ భక్తులు మీ ఇష్ట దేవీ,దేవతలన పిలుస్తున్నారు. ఎంతెంతగా ప్రత్యక్షతా సమయం స్పష్టంగా మరియు సమీపంగా వస్తుందో అంతగా మీ అందరి దేవవంశం అంటే రాజ్యవంశం మరియు ఇష్టవంశం ప్రత్యక్షం అవుతూ ఉంటుంది. మేమే ఇష్టదేవతగా అయ్యి అనేక భక్తాత్మల మనోకామనలను పూర్తి చేయాలి అని అనుభవం చేసుకుంటారు. ఎలా అయితే రాజ్యవంశంలో నెంబర్‌వారీగా ఉంటారో అలాగే పూజ్య రూపంలో కూడా నెంబర్‌వారీగా ఇష్టదేవతగా అవుతారు. మేము ఏ ఇష్టదేవత? అనేది మీకు జ్ఞాపకం ఉందా? ఏ దేవీ రూపంలో మీకు పూజ జరుగుతుంది? మీ భక్తిమాలను తెలుసుకుంటున్నారా? ఇప్పుడు ఎవరైతే మీకు సేవలో సహయోగిగా, తోడుగా అవుతారో వారిలో కొద్దిమంది రాజ్యవంశంలోకి వస్తారు, కొద్దిమంది ప్రజలలోకి వస్తారు. ఈ సమయంలో సేవా సహయోగులు మరియు సమీప సహయోగులు మరియు భవిష్యత్తులో ఉన్నత కుటుంబీకులు మరియు ప్రజలు మరియు భక్తిలో ఇష్టవంశీయులు మరియు భక్తులుగా అవుతారు. ఇష్టదేవ వంశావళిని కూడా చూపిస్తారు. మేము రాజ్యవంశీ నుండి ఇష్టవంశీయులమేనా? అని స్వయాన్ని అడగండి. ఏ నెంబర్ యొక్క ఇష్టదేవతలు? కొంతమంది ఇష్టదేవతలకు రోజు పూజ జరుగుతుంది, కొంతమందికి అప్పుడప్పుడు జరుగుతుంది, కొంతమందికి నియమానుసారం యుక్తీయుక్తంగా జరుగుతుంది, కొంతమందికి ఎప్పుడు వస్తే, ఎలా వస్తే


Created by Universal Document Converter